వేతనాలు, బిల్లులు మంజూరెప్పుడో?

- నాలుగు నెలలుగా వేతనాలు, బిల్లులు రాని వైనం
- ఇబ్బంది పడుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు



ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్న భోజనం వండుతున్న నిర్వాహకురాలు

ఇబ్రహీంపట్నం: అప్పులు తెచ్చి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న నిర్వాహకులకు 4 నెలలుగా వేతనాలు, 3 నెలలుగా కోడిగుడ్ల బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారు. చాలీచాలనీ వేతనాలతో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో నిర్వాహకులు అప్పుల పాలవుతున్నారు. మండలంలోని 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్ స్కూల్, 16 ప్రాథమిక పాఠశాలలు, 6 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 30 మంది ఏజెన్సీ నిర్వాహకులు 2350 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వండి పెడుతున్నారు. కూరగాయాలు, పప్పుదినుసుల ధరలు పెరిగినప్పటికీ విద్యార్థులకు వివిధ రకాల కూరగాయల వంటలతో పాటు వారానికి 3 రోజుల పాటు కోడిగుడ్లు అందిస్తున్నారు. కోడిగుడ్లను రూ. 7కి ఒక్కటి కొనుగోలు చేసి విద్యార్థులకు పెడుతున్నామని, 3 నెలలుగా బిల్లులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు, బిల్లులు రాక ఇబ్బందులు

ఏజెన్సీ నిర్వాహకులకు ప్రభుత్వం అందిస్తున్న రూ. 2 వేల గౌరవ వేతనం, నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు 4 నెలల వేతనాలు చెల్లించాల్సి ఉంది. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు 3 నెలల బిల్లులు చెల్లించాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు వేతనాల బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు చేసి వంట చేస్తున్నామని వెంటనే వేతనాలు, బిల్లులు చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు. రోజురోజుకు కోడిగుడ్లు, కూరగాయలు, పప్పుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వమే హాస్టళ్లు, గురుకులాలకు సరఫరా చేసినట్లు కోడిగుడ్లు, కూరగాయాలను సరఫరా చేయాలని కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతీ నెల బిల్లులు, వేతనాలు చెల్లించాలి. అప్పులు చేసి వంట చేస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చే ధరల కన్న కోడిగుడ్ల ధరలు పెరిగినందునా ఎక్కువ రేట్లు పెట్టి విద్యార్థులకు కోడిగుడ్లను అందిస్తున్నాం. ప్రతి నెలా బిల్లులు చెల్లించకపావడంతో ఇబ్బంది పడుతున్నాం.

– బైరీ గంగవ్వ, నిర్వాహకుల సంఘం మండల అధ్యక్షురాలు, ఇబ్రహీంపట్నం

బిల్లులు ఎస్టీవోకు పంపాం



మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలల వేతనాలు, మూడు నెలల కోడిగుడ్ల బిల్లులు చేసి మంజూరు కోసం ఎస్టీవోకు అందచేశాం. బిల్లు పాస్ కాగానే నిర్వాహకుల ఖాతాల్లో జమవుతాయి.

– మధు, ఎంఈవో, ఇబ్రహీంపట్నం



సారంగాపూర్: మండలంలోని రేచపల్లిలో పశువైద్య ఉపకేంద్రం పూర్తి శిథిలావస్థకు చేరింది. పైకప్పు పూర్తిగా కూలిపోయి, పెంకులు రాలిపోతున్నాయి. పశువైద్య సిబ్బందికి ఉండదానికి, మందులు నిలువ చేయడానికి చాలా ఇబ్బందిగా మారింది. గతంలో నిధులు మంజూరైన పనులు చేపట్టకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయి. ప్రభుత్వం తక్షణమే దృష్టిసారించి, నూతన భవనం నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: డాక్టర్ సునీల్ పశువైద్యాధికారి సారంగాపూర్, సెల్ నంబర్: 9493056493

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

క్లుప్తంగా

ప్లాస్టిక్ వాడితే చర్యలు



జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

కోరుట్ల: పట్టణంలోని కిరాణాలు, బేకరీలు, ఇతర దుకాణాల్లో మున్సిపల్ ప్రత్యేక అధికారి బీఎస్ లత, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారులకు రూ.11 వేల వరకూ జరిమానాలు విధించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేశ్, జగదీష్, అనిల్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన జగిత్యాల డిపో మేనేజర్



ఎస్పీకి పూలమొక్కను అందిస్తున్న కల్పన

జగిత్యాలక్రైం: ఆర్టీసీ జగిత్యాల డిపో మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కల్పన బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కొచ్చెరువు మత్తడి పరిశీలన



మత్తడిని పరిశీలిస్తున్న ఈఈ, డీఈ

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్ గ్రామశివారులో కొచ్చెరువు మత్తడిని నీటిపారుదలశాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. గతేడాది కురిసిన భారీ వర్షాలకు కొచ్చెరువు మత్తడి కోతకు గురైంది. మత్తడి మరమ్మతుకు రూ. 20 లక్షలు మంజూరు కావడంతో చేయాల్సిన పనులను కాంట్రాక్టర్‌కు వివరించారు. వేసవికాలంలో మత్తడి మరమ్మతు పనులు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట డీఈ ప్రశాంత్, ఏఈ శ్రీనివాస్, రాజు, నాయకులు కల్లెడ గంగాధర్, ధనుంజయ్‌రెడ్డి, శేఖర్ ఉన్నారు.

ప్రీస్కూల్ నమోదు శాతం పెంచాలి



మాట్లాడుతున్న సీడీపీవో మమత

రాయికల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ నమోదు శాతాన్ని పెంచాలని సీడీపీవో మమత సూచించారు. బుధవారం రాయికల్ పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీస్కూల్ నమోదు శాతం పెంచాలని, ప్రతినెల చిన్నారుల పిల్లల ఎదుగుదల, ప్రతినెల పర్యవేక్షిస్తూ తల్లులకు గృహ సందర్శనలో భాగంగా సలహాలు సూచనలు అందించాలని సూచించారు. తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మావతి అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



బార్ అసోసియేషన్ సభ్యులు

ధర్మపురి: ఇటీవల ఎన్నికైన ధర్మపురి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం జడ్జి శ్యామ్‌ప్రసాద్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా అలుక వినోద్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా బందెల రమేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల శ్రీకాంత్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా జితేందర్‌రెడ్డి,, కోశాధికారిగా జాజాల రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బత్తిని ఇంద్రకరణ్ ప్రమాణస్వీకారం చేశారు.

సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకం

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

మల్యాల: రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం దేశంలోనే చరిత్రాత్మకమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మల్యాల మండలంలోని నూకపల్లిలో బుధవారం సన్న బియ్యం పంపిణీని జిల్లా అదనపు కలెక్టర్ లత, ఆర్డీవో మధుసూదన్‌తో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. నూకపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మిర్జీ శ్రీనివాస్ సహకారంతో యువకులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం అందజేస్తోందన్నారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రైతులకు అదనంగా రూ.500 బోనస్ అందజేస్తున్నామని గుర్తు చేశారు. సన్నబియ్యం పంపిణీతో పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ మునీందర్, ఆర్‌ఐ తిరుపతి, సీఐ నీలం రవి, ఎస్సై నరేశ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, దొంగ ఆనంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగులమ్మ జాతర



నాగులమ్మను ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు

కోరుట్లరూరల్: మండలంలోని నాగులపేటలో నాగులమ్మ తల్లి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. నాగులమ్మకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.భక్తులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు నాగులమ్మకు పూజలు చేశారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న చైర్మన్ గోవర్ధన్

మెట్‌పల్లి: రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. పట్టణంలోని 13 వార్డు రేగుంటలో బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి ఆయన బియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ భూమేశ్, నాయకులు సంతోష్‌రెడ్డి, ఖుత్బుద్దీన్ తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం: పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని డబ్బా, వర్షకొండ, ఇబ్రహీంపట్నం, యామాపూర్, గోధూర్ గ్రామాల్లో బుధవారం సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆర్‌ఐ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్,నాయకులు, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

మల్లాపూర్: తెల్లకార్డు ఉన్న లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని అన్నిగ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కోరుట్ల: కేంద్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేశ్ అన్నారు. పట్టణంలో బుధవారం రేషన్ షాపు వద్ద ప్రదాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెండెం గణేశ్, బీజేపీ నాయకులు తోట రాజేశ్, పోతుగంటి శ్రీనివాస్ గౌడ్, గుండేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని 22వ వార్డులోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇన్‌చార్జి తహసీల్దార్ ఫారుక్ బుధవారం ప్రారంభించారు.కార్యక్రమంలో ఆర్‌ఐ వై. రాజేందర్ రావు, బీజేపీ నాయకుడు మాడవేని నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పేదలను ఆదుకోవడం కోసమే కేంద్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు అన్నారు. సన్నబియ్యం పంపిణీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి ఆరేళ్లుగా ప్రధానమంత్రి ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్ పాటు గుంటుక సదాశివ్, దొనికెల నవీన్, ఇల్లెందుల కృష్ణమాచారి, కొండ్లెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి





రాయికల్ మండలం ఇటిక్యాల, కథలాపూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

కోరుట్లటౌన్/రాయికల్/మల్లాపూర్/కథలాపూర్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం కోరుట్ల, ఇటిక్యాల, కథలాపూర్, మల్లాపూర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భారతమాత ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు కృషి చేసిన మహానాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సమాచారం..

6 నుంచి రాములోరి బ్రహ్మోత్సవాలు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 6 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసారు. ఈ నెల 6న స్వామివారి కల్యాణం, 7,8న ప్రత్యేక 9న శకటోత్సవం,రాత్రి 8 గంటలకు డోపు కథ, 10న స్వామివారి రథోత్సవం, 11న వన భోజనాలు, స్వామి వారి గ్రామ ఊరేగింపు పల్లకీ సేవ ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవాలకు సారంగాపూర్, బీర్‌పూర్, ధర్మపురి, జన్నారం మండలాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరానున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రాయికల్: పట్టణం తోపాటు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తుమ్మల నవీన్ గురువారం తెలిపారు.

4న తైబజార్ డైలీ మార్కెట్ వాటర్ ప్లాంట్స్ వేలం

మల్యాల: గ్రామ పంచాయతీ పరిధిలో వాటర్ ప్లాంట్స్, తైబజార్ మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ గదులను ఈ నెల 4 వ తేదీన వేలం వేయనున్నట్లు కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. 2025–26 సంవత్సరానికి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు వేలం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.10వేల డిపాజిట్ చెల్లించడంతోపాటు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండకూడదని పేర్కొన్నారు.

రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో ముద్రించాలి

జగిత్యాలటౌన్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేస్తున్న రేషన్‌కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ముద్రించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రంలో పేదలకు పంచే బియ్యంపై కేంద్రం ఏటా రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. రాష్ట్రం కేవలం కిలో బియ్యాన్ని మాత్రమే ఇస్తూ రేషన్ బియ్యం తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మేడిపల్లి: జిర్బ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలో కమ్మరిపేట చౌరస్తా వద్ద చలివేంద్రంను తహసీల్దార్ గోలి రవి ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, ఏనుగు రమేశ్ రెడ్డి, చేపూరి నాగరాజు, పుల్లూరి దేవయ్య, బొమ్మెన ప్రశాంత్, చెక్కపల్లి సంజీవ్, వంగ వెంకటేశం, మార్గం సర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి ప్రతిష్ఠాపన ఉత్సవాలు



మల్లాపూర్: మండలంలోని రాఘవపేటలో శ్రీ కృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మేడాలమ్మ, కేతమ్మ సహిత శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం విగ్రహాలు ఊరేగించి సాయంత్రం ప్రత్యేకపూజలు చేశారు. 3,4 తేదీల్లో హోమాలు, అభిషేకాలు, ప్రత్యేకపూజలు, మహా అన్నదానం ఉంటుందని శ్రీ కృష్ణయాదవ సంఘం సభ్యులు దేశెట్టి భూమేష్, ఎట్టం మల్లేష్, అందుగుల భాస్కర్, మాదం రవి, బైరి రాజరెడ్డి తెలిపారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే సంజయ్ పూజలు



మార్కండేయ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మల్లాపూర్: ఆలయాలు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. మల్లాపూర్ మండలంలోని రాఘవపేటలో శ్రీ మేడాలమ్మ, కేతమ్మ సహిత శ్రీ మల్లికార్జున స్వామి, నవగ్రహ ప్రతిష్టాపన విగ్రహాలను బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిట్టాపూర్‌లో భక్తమార్కండేయ స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ధర్మాన్ని సంరక్షిస్తూ, చరిత్రను తెలుసుకుంటూ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతను చాటే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనంతర ఎమ్మెల్యేను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండి లింగాస్వామి, నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న సీఐ

వెల్గటూర్ : ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట లోని నాగపల్లి లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యుల సహకారతో ఏర్పాటు చేసిన ఆరు సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల అవాంఛనీయ ఘర్షణలు, నేరాలను నివారించడానికి, నిందితులను త్వరగా పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కమిటీ సభ్యులను సీఐ అభినందించారు.కార్యక్రమంలో ఎస్సై ఉమాసాగర్, కానిస్టేబల్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

గుడేటి రెడ్డి యువజన సంఘం అధ్యక్షుడిగా బద్దం సంజీవ్

రాయికల్: పట్టణంలోని గుడేటి రెడ్డి యువజన సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బద్దం సంజీవ్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెల్మ లింబాద్రి,వెల్మ పెద్దిరెడ్డి, కోశాధికారిగా నోముల రాజేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు.

నూతన నియామకం

కోరుట్లటౌన్: పట్టణానికి చెందిన కటుకం సురేందర్ అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ జాయింట్ ట్రెజరర్‌గా ఎన్నికైనట్లు కౌన్సిల్ చైర్మన్ శరవణన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ ప్రతినిధులు బాల గంగాధరశాస్త్రి, కటుకం రాజేంద్రప్రసాద్, గజానంద్, రాజశేఖర్, నాగేశ్వర్‌రావు, ధరందీప్, ఎల్లారెడ్డి, శ్రీహరి, మల్లికార్జున్, ప్రసాద్ సురేందర్‌ను అభినందించి, హర్షం వ్యక్త చేశారు.

విద్యార్థికి అభినందన

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా ప్రాథమిక పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నేమూరి బ్లేస్సికాకు ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన పీఎం శ్రీ పథకం గురించి నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరచడంతో పాఠశాల హెచ్‌ఎం రమేశ్ మెడల్, రూ. 500 నగదు అందచేసి అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లింగంపెల్లి లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.